

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

గురువారం 6 మార్చి 2025 5 పేజీలు






# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ ఘన విజయం

- బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం
- రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలుపు
- సంబరాల్లో బీజేపీ శ్రేణులు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ స్థానంలో బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి ఘన విజయం సాధించారు. గత మూడు రోజులుగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ లో బీజేపి అభ్యర్థి అంజిరెడ్డి సమీప కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిపై 5494 ఓట్లతో విజయం సాధించారు .మొదటి ప్రాధాన్యతలో విజేత తేలకపోవడంతో ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన కౌంటింగ్ లో మూడవ స్థానంలో ఉన్న ప్రసన్న హరికృష్ణకు సంబంధిం చిన ఓట్లలో రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి ఎక్కువ ఓట్లు కైవసం చేసుకోవడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి విజేతగా ప్రకటించారు.అన్ని బ్యాలెట్ బాక్స్ లలోని మొత్తం బ్యాలెట్ పేపర్లు 252029 ఉండగా.. .మొత్తం చెల్లిన ఓట్లు - 223343, మొత్తం చెల్లని ఓట్లు - 28686 ఉన్నాయి.దీనితో గెలవడానికి కోటా నిర్ధారణ ఓట్లు 1,11,672గా నిర్ణయించబడ్డాయి. అయితే మొదటి ప్రాధాన్యత ఓట్లు లెక్కించగా బీజేపి అభ్యర్థి అంజిరెడ్డికి 75675, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి 70565, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 60419 ఓట్లు వచ్చాయి.అయితే నిర్ధారిత కోటా ఓట్లు ఎవరికీ రాకపోవడంతో ఎలిమినేషన్ ప్రక్రియ ప్రారంభించి రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కించారు.ఇందులో భాగంగా పోటీలో ఉన్న మొత్తం 54 మంది అభ్యర్థుల్లో అత్యల్ప ఓట్లు సాధిం చిన అభ్యర్థులను ముందుగా ఎలిమినేట్ చేశారు.మొదటి ప్రాధాన్యత ఓట్ల తో పాటు 53 మంది ఎలిమినేషన్ అనంతరం బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి 78,635 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి 73,644, బిఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ 63,404 ఓట్లు సాధించారు. చివరకు ప్రసన్న హరికృష్ణకు సంబంధించిన రెండో ప్రాధాన్యత ఓట్లలో సైతం బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి 503 ఓట్ల మెజార్టీ సాధిం చారు. బిజెపికి 18,507 ఓట్లు రాదా కాంగ్రెస్ పార్టీకి 17,554 ఓట్లు వచ్చాయి. మొదటి ప్రాధాన్యత ఓట్లతో పాటు హరికృష్ణకి సంబం ధించిన రెండో ప్రాధాన్యత ఓట్లల్లో వచ్చిన ఆదిక్యతను కలుపుకొని బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి 5,494 ఓట్ల మెజార్టీ సాధించారు. దీంతో ఎన్నికల అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి గెలుపొందారని ప్రకటించారు.

## సమాజసేవతోపాటు భగవంతుని సేవ చేయాలి

- ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి.



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి /దోమకొండ**

కామారెడ్డి జిల్లాలోని దోమకొండ మండల కేంద్రానికి చెందిన యాదవ సంఘం (గొల్ల) వారి ఆహ్వానం మేరకు బుధవారం కామారెడ్డి ఎమ్మెల్యే. కాటిపల్లి వెంకటరమణారెడ్డి శ్రీ మల్లికార్జున ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం బుధవారం రోజున ప్రారంభోత్సవం చేసారు. అనంతరం మండల (మిగతా 2లో)

## ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ ఉండకుండా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా , మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం నుండి ప్రారంభమయిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జిల్లా వ్యాప్తంగా 38 సెంటర్ లలో మొదటి రోజు మొదటి సంవత్సరం పరీక్ష ప్రశాంతంగా జరిగాయి. బుధవారం జరిగిన పరీక్షలో 9230 మంది (మిగతా 2లో)

## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల నిర్మల హృదయ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరీక్షల తొలిరోజు అయిన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో (మిగతా 2లో)

## రేవంత్ రెడ్డి నువ్వు తెలంగాణకు ముఖ్యమంత్రివా..? ఓల్డ్ సిటికి ముఖ్యమంత్రివా

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. పాలనలో పూర్తిగా వైఫల్యం (మిగతా 2లో)



# రేవంత్ రెడ్డి నువ్వు తెలంగాణకు ముఖ్యమంత్రివా..? ఓల్డ్ సిటీకి ముఖ్యమంత్రివా

(మొదటి పేజీ తరువాయి)

చెందిన రేవంత్ రెడ్డి, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా డైవర్షన్ రాజకీయాలను నడిపిస్తున్నారని విమర్శించారు. %నాదీజ% ఘటన, శాంతి భద్రతల సమస్య, ప్రజా తిరుగుబాటు, బీజేపీ ఎదుగుదల %-% ఇవన్నీ ఓర్చుకోలేక కిషన్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కిషన్ రెడ్డి కృషి వల్లే మామూనూరు ఎయిర్ పోర్ట్, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, రామగుండం ఎరువుల పునరుద్ధరణ, సమ్మక్క-సరళమ్మ ట్రైబల్ యూనివర్సిటీ వంటి ప్రాజెక్టులకు కేంద్రం మద్దతు అందించిందని స్పష్టం చేశారు.బీజేపీ 8 ఎమ్మెల్యేలు, 8 ఎంపీలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడంతో రేవంత్ రెడ్డి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో అభివృద్ధి ప్రాజెక్టులకు బీజేపీ అడ్డుపడిందా? రేవంత్ రెడ్డి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఓటుకు నోటు' కేసులో దొరికినవారు బీజేపీ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి బహిర్గతం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హిందువులను చిన్నచూపు చూస్తూ, ఓటు బ్యాంకు కోసం మతపరమైన ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. రంజాన్ సందర్భంగా 10%ష్ట% ప్రీఫైనల్ పరీక్షల షెడ్యూల్ మారుస్తావా మధ్యాహ్నం భోజన సమయంలో పిల్లలను ఇబ్బంది పెట్టేలా టైం టేబుల్ మార్చడం ఏంటి అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి హిందువుల ఓట్ల కోసం దేవతల మీద ప్రమాణం చేసి గెలిచాక, ఓ వర్గానికి జీ హుజుర్ అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జమియతే ఇస్లామిక్ నిషేధిత సంస్థల కార్యక్రమాలకు ప్రభుత్వ ధనం ఖర్చు చేయడాన్ని తప్పుబట్టారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మార్చే సమయం దగ్గర్లోనే ఉంది అని హెచ్చరించారు. బీజేపీ మాత్రమే తెలంగాణ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంది. రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలకు తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి కలిసికట్టుగా కృషి

**- అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

సమాజానికి పెను సవాలుగా మారిన మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ నేతృత్వంలో బుధవారం జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు సమన్వయంతో మరింత గట్టిగా పని చేయాలని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై గట్టి



నిఘా పెడుతూ, వాటిని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా రోడ్డు, రైలు మార్గాల ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున ఆర్టీసీ, రైల్వే అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని, తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకు చేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు, ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది, స్థానికంగా ఎక్కడైనా గంజాయిని అంతర పంటగా సాగు చేస్తున్నారా అనే వివరాలకు పక్కాగా గుర్తిస్తూ, వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాల వినియోగాన్ని నియంత్రించవచ్చని సూచించారు. కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలం నిల్వల గురించి ఆరా తీసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ దిశగా పోలీస్, ఎక్సయిజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని అదనపు కలెక్టర్ హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర్ రావు, అటవీ, వాణిజ్య పన్నులు, ఔషధ నియంత్రణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మోడల్ ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మాడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీ మండలంలో నిర్మించే ఇందిరమ్మ మాడల్ ఇంటి నిర్మాణాలను వెంటనే పూర్తిచేయాలని అన్నారు. పలు మండలాల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, వివిధ దశల్లో ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టే మేస్త్రీ లకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు ప్రతీ మండలానికి ఇద్దరు చొప్పున శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక, ఇతర ముడిసరుకు సమకూర్చాలని తెలిపారు. ఇటుక తయారీ కోసం స్వయం సహాయక సంఘాలు గుర్తించి యూనిట్లు మంజూరు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు నిరుపేదలకు ప్రాధాన్యత కల్పించాలని, ఇళ్ల నిర్మాణాలకు సిద్ధంగా ఉన్న వారు ఇళ్లు నిర్మించుకునేందుకు అనుమతించాలని తెలిపారు. కొత్త మండలాల్లో మాడల్ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గుర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జడ్పీ సీఈవో చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, గృహనిర్మాణ శాఖ ఈఈ విజయపాల్ రెడ్డి, ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ గ్రామ శివారులో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను బుధవారం ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీల రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలకు వారికి కల్పించిన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ పనుల వద్ద త్రాగునీటిని ఏర్పాటు చేయాలని టెక్నికల్ అసిస్టెంట్ లకు ఆదేశించారు. అలాగే ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలని సిబ్బందికి సూచించారు

## ఎల్లాపూర్ తండాలో అక్రమ ఇసుక రవాణా కేసు నమోదు

**సూర్య రాజంపేట**

ఎల్లాపూర్ తండా నుండి అక్రమంగా నిలువ చేసిన ఇసుకను తరలిస్తున్న సమాచారం పై రాజంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక టిప్పర్, ఐదు ట్రాక్టర్లపై కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంలో నిందితులను మంగళవారం ఎమ్మార్వో ఎదుట బైండోవర్‌కు హాజరు చేయనున్నారు. ప్రమాదకరంగా, అనుమతి లేకుండా చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.



# సమాజసేవతోపాటు భగవంతుని సేవ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో ప్రహరీ గోడను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డినీ. శాలువాలతో ఘనంగా యాదవ సంఘ సభ్యులు, ముదిరాజులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సమాజ సేవతో పాటు భగవంతునికి సేవకులమై ఉండాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అన్నారు. ప్రజల సేవతోపాటు దేవుడి దయ పొంది మంచి మార్గంలో సమాజాన్ని నడిపించడంలో ప్రతి మానవుడి సహకారం మార్గదర్శకంగా అమలు చేసేందుకు ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించాలన్నారు. సమాజానికి దేవుడికి చేసే సేవను డబ్బుతో వెలకట్టలేమని దీనిని రేపటి భావితరాల యువత ఇదే బాటలో నడిచి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో దోమకొండ ముదిరాజ్ సంఘం సదర్ సంఘం, ఆలయ కమిటీ సభ్యులు, యాదవ సంఘం సభ్యులు , బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

తాగునీటి వసతి, ఏ.ఎన్,ఎం, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. కలెక్టర్ వెంట పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సురయ్య, తదితరులు ఉన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ ఉండకుండా చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులకు గాను 8863 మంది విద్యార్థులు హాజరయ్యారని, 347 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. ఇందులో జనరల్ గ్రూప్ లో 7786 మందికి గాను 7555 మంది హాజరుంకాగా, 231 మంది గైర్ హాజరు అయ్యారని తెలిపారు. వొకేషనల్ గ్రూప్ లో 1444 మంది విద్యార్థులకు గాను 1308 మంది హాజరు కాగా, 116 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాల కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలకు పంపించే సమయంలో ప్రతీ విద్యార్థిని తప్పనిసరిగా పరిశీలించి పంపించాలని తెలిపారు. గడియారాలు, ఎలక్ట్రానిక్ గాడ్జెస్ కూడా అనుమతించ కూడదని తెలిపారు. అనధికార వ్యక్తులను లోనికి పంపించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారి షేక్ సలాం, తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ సేవలు ప్రారంభం

**సూర్య,లింగంపేట్**



మండల కేంద్రంలోని తపాల శాఖలో బుధవారం శాశ్వత ఆధార్ కేంద్రాన్ని ఎస్పీయం సూర్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా తపాల శాఖ డివిజన్ అధికారి సుజిత్ కుమార్ ఆదేశానుసారం శాశ్వత ఆధర్ కేంద్రం ప్రారంభించడం జరిగిందన్నారు.ఆధార్ లో సవరణ,పుట్టిన తేదీ,వయసు మార్పు, అడ్రస్ మొబైల్ నెంబర్, బయో మెట్రిక్,ఫోటో వేలి ముద్రలతో సంబంధిత ఒరిజి పత్రాలు తీసుకువచ్చి సరి చేసుకోవచ్చన్నారు.పది సంవత్సరాల కొకసారి తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆధార్ కేంద్రం ఆపరేటర్ మోహన్,పోస్టల్ సిబ్బంది లింగం, నితిన్, వినోద్,( శీనివాస్, రమ్య,మనూష,మారుతి, రాహుల్,ఆశయ్య,పాల్గొన్నారు.

# బాధితులకు ఆర్థిక సహాయం చేసిన మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్

**సూర్య, బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలో గత నాలుగు రోజుల క్రితం గ్రామపం చాయతీకి చెందినట ౧వంటి పారి శుధ్య కార్మికుల ఇల్లు దగ్ధమవ డంతో బాధితులకు మాజీ జడ్పిటిసి ద్రోణావల్లి సతీష్ ఆర్థిక సహాయం చేశారు. బాధితులకు ఒక్కొక్కరికి 5000 రూపాయలు మరియు 50 కిలోల బియ్యాన్ని అందజేసి మానవత్వం చాటుకున్నారు. అలాగే ఎవరైనా ఆర్థిక సహాయం చేయాలనుకున్నవారు తమకు తోచిన విధంగా సహాయం చేయగలరని బాధితులు వేడుకున్నారు. ఆయన వెంట నారాయణ , పోగు పాండు , క్రిష్ణ తదితరులు ఉన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన రాపిడ్ యాక్షన్ ఫోర్స్...!

**సూర్య ఎల్లారెడ్డి**

భారత హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ లో ఒక భాగమైన ఆర్.ఏ.ఎఫ్ (రాపిడ్ యాక్షన్ ఫోర్స్) 1992 సంవత్సరంలో భారత హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఒక విభాగాన్ని స్థాపించినది. దేశంలోని ఏ రాష్ట్రం లోనైనా శాంతిభద్రతల సమస్య తలెత్తినప్పుడు మతఘర్షణలు జరుగుతున్నప్పుడు అదుపు చేయడం ఈ ఫోర్స్ యొక్క ముఖ్య ఉద్దేశం. మన తెలంగాణ రాష్ట్రంలో హాకింపెట్ సికింద్రాబాదు నందు 99 బెటాలియన్ కలదు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలో అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా భౌగోళిక పరిస్థి తులను తెలుసుకోవడానికి జిల్లాకు రావడం జరిగింది. జిల్లా పోలీసు అధికారుల ఆదే శానుసారం, బుధవారం సాయంత్రం, ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోనీ పోలీస్ స్టేషన్ నుండి, పెద్ద మజీద్ మీదుగా, డైలీ మార్కెట్, గాంధీచౌక్ ,బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ ఆర్.ఏ.ఎఫ్ వారు మన జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితులు తెలుసుకోవడం గురించి ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తు న్నట్లు తెలిపినారు, ఏదైనా శాంతి భద్రతల, సమస్య, మతఘర్షణలు జరిగిన పుడు వెంటనే వచ్చి జిల్లా పోలీసులకు సహాయ సహకారాలు అందిం చి బందోబస్తు నిర్వహించి అదుపు చేయడం గురించి ఈ ఫ్లాగ్ మార్చ్ ముఖ్య ఉద్దేశం, ప్రజలకు సెన్స్ ఆఫ్. సెక్యూరిటీతో పాటు మేమున్నామనే భరోసా కల్పిం చడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్, 40 రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్నారు.





## బాధిత కుటుంబానికి ఎల్ ఓ సి అందజేత

**సూర్య మోర్తాడ్**



మోర్తాడ్ మండలం దొన్కల్ గ్రామానికి చెందిన బాధితుడు టి. ప్రవీణ్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయమై కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ చొరవతో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేశారు.

వివరాల్లోకి వెలితే బాధితుడు టి. ప్రవీణ్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. వెంటనే కుటుంబ సభ్యులు హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చేర్పిం చారు. అక్కడ వైద్యులు చేసిన వైద్య పరీక్షల అనంతరం గుండె ఆపరేషన్ అవసరం ఉందని వైద్యులు తెలిపారు. ఆర్థిక స్తోమత అంతంత మాత్రంగా ఉన్న బాధితుడు ప్రవీణ్ పరిస్థితిని సునీల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయం తెలియగానే వెంటనే స్పందించిన సునీల్ కుమార్ బాధితుడు ప్రవీణ్ గుండె ఆపరేషన్ నిమిత్తం ప్రభుత్వపరంగా ఎల్ఓసి అందజేయడం జరిగింది. ఆపద సమయంలో ఆదుకున్నందుకు సునీల్ కుమార్ కు కుటు ంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. తన కుమారుని ఆపరేషన్ కోసం సహాయం చేసినందుకు గాను సునీల్ కుమార్ కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు. మా కుటుంబ పరిస్థితి బాగులేని సమయంలో సహాయం చేయడం మేము ఎప్పటికీ మరిచి పోలేమని తల్లిదండ్రులు వారి అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

## నాగిరెడ్డి పేటలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**- మొదటి రోజు 15 మంది విద్యార్థులు గైర్హాజర్**

**సూర్య, నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మొదటి రోజు 15 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారు. మండల కేంద్రంలోని పరీక్షా కేంద్రంలో, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో పాటు, మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, సిద్ధార్థ జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు రాశారు. ఇంటర్ మొదటి సంవత్సరం 142 మంది విద్యార్థులకు గాను 133 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 9 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు, ఒకేషనల్ కోర్సు 75 మంది విద్యార్థులకు గాను 69 మంది హాజరుకాగా ఆరుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ అక్కం విష్ణు తెలిపారు.



## నిజాంసాగర్ బీసీ హాస్టల్‌ను తనిఖీ చేసిన కామారెడ్డి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చింతల శంకర్ నేత

**సూర్య ఎల్లారెడ్డి**



నిజాంసాగర్ మండల కేంద్రంలోనీ బీసీ హాస్టల్లో పలు సమస్యలు ఉన్నా యని మా దృష్టికి రావడంతో హాస్టల్ను సందర్శించి పలు సమస్యలను గుర్తించడం జరిగిందనీ కామారెడ్డి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ బుధవారం సాయంత్రం సూర్యతో చరవాణిలో తెలిపారు ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తాగునీటి వసతి సరిగా లేదు తాగు నీటిలో నలకలు, కులాయి పరిశుభ్రంగా లేకపోవడం, స్నానాల గదులు సరిగా లేకపోవడం బాత్రూంల పరిశుభ్రంగా లేకపోవడం వల్ల పిల్లలకు వంటి వధులు రావచ్చని అన్నారు బాత్రూంలో లైట్లు వెంటిలేషన్ లేకపోవడం రాత్రి సమయాల్లో బాత్రూంలోకి వెళ్లాలంటే బాత్రూంలో బల్బులు లేకపోవడం, హాస్టల్లో పైకప్పు పెచ్చులు ఊడి కింద పడడంతో విద్యార్థులు భయాం దోళనకు గురవుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు, సమస్యలను హాస్టల్కు ఇంచార్జి వార్డెన్ ఉండడం పలు సమస్యలను గుర్తించడం జరిగిం దని ఆన్నారు, ప్రభుత్వం వెంటనే స్పందించి హాస్టల్ వార్డెన్‌లను భర్తీ చేసి రాష్ట్రంలో ఉన్న ప్రతి హాస్టల్ కు ఇన్చార్జి వార్డెన్లను తీసేసి పర్మినెంట్ వార్డెన్లను నియమించాలని ఈ సందర్భంగా కోరుతున్నాము, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఇలా దృష్టికి తీసుకెళ్తా మని, ప్రభుత్వం స్పందించి వెంటనే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు నూతన హాస్టల్ బిల్డింగ్, దాని చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువు కోవడానికి ప్రోత్సహిం చాలని వారికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ జిల్లా ఉపాధ్యక్షుడు లోక సంతోష్ జిల్లా యువజన విభాగమ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ గౌడ్, జుక్కల్ కాన్సెన్సీ ఇంచార్జ్ ఆకుల లక్ష్మణ్ యాదవ్, నిజాం సాగర్ మండల ఇంచార్జ్ నాగరాజు, నిజాం సాగర్ మండల అధ్యక్షుడు గాజుల చంద్రశేఖర్ పిట్లం మండల సోషల్ మీడియా ఇంచార్జ్ అప్రోచ్ తదితరులు పాల్గొన్నారు

## నిఘా నీడలో ఇంటర్ పరీక్షలు

**- పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు**

**సూర్య,లింగంపేట్**



నిఘా నీడలో ఇంటర్ పరీక్షలు బుధ వారం ప్రారంభమయ్యాయి.ఇంటర్ మీడియట్ పరీక్షల్లో మాస్ కాపీకి పాల్పడకుండా ఉండేందుకు మెరిట్ విద్యార్థులు నష్టపోకుండా విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయంతో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రతిష్టాత్మకంగా ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసింది. లింగంపేట్ మండలం కేంద్రంలోని ప్రభుత్వ బాలుర కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం తెలుగు పేపర్ ఉదయం 9 గంటల నుండి 12 గంటలకు ప్రశాంతంగా జరిగాయి.

## సైబర్ క్రైమ్ పై కామారెడ్డి బస్టాండ్ లో అవగాహన సదస్సు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



బుధవారం రోజున సైబర్ జాగృత దివాస్ సంధర్బంగా సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం స్థానికకొత్త బస్టాండ్ నందు నిర్వహించడం జరిగిందని సై సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమం లో 1.డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ 2.జాబ్ ఫ్రాడ్ 3. సైబర్ స్లావేరి 4.సైబర్ స్టాకింగ్ 5. APK ఫైళ్లు 6.బ్యాంకుల నుంచి నకిలీ కాల్స్ 7.ఇన్వెస్ట్మెంట్స్ (స్టాక్) మోసాలు 8.డైల్ 1930 ప్రాముఖ్యత 9. గోల్డెన్ అవర్ ప్రాముక్యత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సైబర్ కానిస్టేబుల్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల బాలికల పాఠశాలలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమం

**సూర్య రాజంపేట**



స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల రెసిడెన్షియల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో (తాడ్వాయి) ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థి నులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జరిగిన ఈ కార్యక్ర మంలో "జీవన నైపుణ్యాలు మరియు పరీక్షల్లో ఒత్తిడి" అనే అంశంపై ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ రమేష్ చైతన్య విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు.ఈ అవగాహన సదస్సులో విద్యార్థులకు పరీక్షల్లో అనుసరిం చవలసిన వ్యూహాలు, జ్ఞాపకశక్తి పెంపొందించుకునే చిట్కాలు. ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి, నైతిక విలువలు మరియు జీవన నైపుణ్యాల ప్రాధాన్యత పెంపొందించుకునే మార్గాలను నేర్పించారు.సమాజం కోసం యువత బాధ్యతగా ఉండాలి యువత సినిమా హీరోల పట్ల వెర్రి అభిమానం చూపిం చకుండా, తల్లిదండ్రులను గౌరవిం చాలనే సందేశాన్ని ఇచ్చారు. మొబైల్ ఫోన్, డ్రగ్స్, చెడు వ్యసనాలు దాటు కుని జీవితంలో ముందుకు వెళ్లాలని సూచించారు. ఆత్మహత్యల ఆలోచన లకు పోకుండా ధైర్యంగా ముందుకు సాగాలని విద్యార్థులను ప్రేరేపిం చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సురేఖ, సీనియర్ ఉపాధ్యాయినులు భాను జ్యోతి, అనూష ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మల్లన్న, ఎల్లమ్మ దేవాలయంలో కడప వేడుక

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలం పెద్దాయిపల్లి గ్రామ యాదవ (గొల్ల) సంఘ ఆహ్వానం మేరకు, కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల ప్రకారం, మల్లన్న, ఎల్లమ్మ దేవాలయ ంలో కడప పెట్టే కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి పాల్గొన్నారు..

## ఆస్తికోసం తండ్రిని కొట్టిన కుమారుడు

**- చికిత్స పొందుతూ తండ్రి మృతి**

**సూర్య, లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని శెట్పల్లి గ్రామానికి చెందిన వల్లకాటి లింగం చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు లింగంపేట్ ఎస్సై వెంకట్ రావ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి శెట్పల్లి గ్రామానికి చెందిన వల్లకాటి లింగం ను అతని కుమారుడు వల్లకాటి చంద్రశేఖర్ ఆస్తి కోసం ఫిబ్రవరి 18 న మద్యం మత్తులో తండ్రి లింగం ను తలపై కొట్టాడు ఇట్టి విషయంలో లింగంపేట్ పోలీస్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది.వల్లకాటి లింగం చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు.ఇట్టి కేసులో వల్లకాటి చంద్రశేఖర్ ను ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో విచారించగా నేరాన్ని అంగీకరించాడంతో రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

## పరీక్షా కేంద్రం వద్ద వైద్య సేవలు

**సూర్య- బిక్కనూర్**



ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభమై నందున మండల కేంద్రం లోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరీక్ష రాసే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మండల వైద్యాధికారి దివ్య ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రం వద్ద ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎవరైనా విద్యార్థులు అస్వస్థతకు గురైతే ప్రథమ చికిత్స అందించేందుకు ఆశా కార్యకర్తను అందుబాటులో ఉంచారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందజేశారు. పరీక్షలు ముగిసే వరకు కళాశాల పరీక్షా కేంద్రం వద్ద వైద్య సేవలు కొనసాగుతాయని ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త రేణుక పాల్గొన్నారు.

# వేసవి తీవ్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలి

## - అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

వేసవిలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. ఎండల తీవ్రత, చేపట్టాల్సిన జాగ్రత్త చర్యలపై బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ నేతృత్వంలో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులకు అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈసారి వేసవి సీజన్లో సాధారణం కంటే ఎక్కువగా ఉష్ణోగ్రతలు ఉండే అవకాశం ఉందని వస్తున్న హెచ్చరికలను దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. వేసవిలో కార్మికులు, ప్రజలు భారీ ఉష్ణోగ్రతల వల్ల వడగాడ్పులకు లోనై ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. లేబర్ అడ్డాలు, పని ప్రదేశాలను గుర్తించి తాగునీరు అందుబాటులో ఉంచాలని, అన్ని బస్తీ, పీ.హెచ్.సీ, సీ.హెచ్.సీలలో రెట్టింపు స్థాయిలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను నిల్వ ఉండేలా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య, ఉపాధి హామీ, పర్యావరణ, పంచాయతీరాజ్, కార్మిక తదితర శాఖలు వడదెబ్బ నివారణపై కార్యచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రతి ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ సెంటర్లలో ఓఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, కేంద్రాలకు వచ్చే వారికి ఓఆర్ఎస్ ద్రావణం అందించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వసతి గృహాలలో ఎండ తీవ్రత పై అవగాహన కల్పించాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలని సూచించారు. ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో ప్రజలు ఇళ్ల నుండి బయటకు రాకుండా చూడాలని, ఒకవేళ అత్యవసరం అయితే తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సాధారణానికి మించి వేసవి ఉష్ణోగ్రతలు ఉన్న సమయాలలో ఏమి చేయాలో ఏమి చేయకూడదనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని



అన్నారు. ప్రధానంగా వ్యవసాయ కూలీలు, ఉపా ధి హామీ కూలీలు, వివిధ పరిశ్రమలలో పని చేసే వారు, భవన నిర్మాణ రంగ కార్మికులు తదితరులు ఎండలో పని చేయాల్సి రావడం వల్ల ఎక్కువగా వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉన్నం దున అలాంటి వారందరికీ తగు సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వడదె బ్బ నివారణ కోసం పాటించాల్సిన పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ కర పత్రాల ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొంది ంపజేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజశ్రీను ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలకు వారు పని చేసే ప్రదేశాల్లో నీడను అందించేందుకు టెంట్లు ఏర్పాటు చేయా లని, కూలీలు తప్పనిసరిగా తమ వెంట తాగు నీటిని తెచ్చుకునేలా చూడాలని సూచిం చారు. జిల్లాలో ఎక్కడ కూడా వడదెబ్బతో ప్రజలు ఇబ్బం దులు, అనారోగ్యాల బారిన పడకుండా అధికారు లు అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డైరీ టెక్నాలజీకి ఉజ్వలమైన భవిష్యత్!!

## - ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ ఉమాపతి వెల్లడి!

**సూర్యకామారెడ్డి టౌన్**

డైరీ టెక్నాలజీకి ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కామారెడ్డిడైరీ టెక్నాలజీ ఇన్చార్జి ప్రిన్సిపల్ ఉమాపతి తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 60 ఎకరాల విస్తీర్ణంలో కామారెడ్డిలో డైరీ టెక్నాలజీ కోర్స్ ఉందని తెలంగాణలో మరెక్కడా లేదని ఆయన అన్నారు. కంప్యూటర్ టెక్నాలజీ రంగం అంటూ యువత ఆవైపు మాత్రమే దృష్టి సారించారని పుష్కలమైన ఉపాధి అవకాశాలు ఉన్న డైరీ కోర్స్ పట్ల శ్రద్ధ చూపకపోవడంబాధాకరంగా ఉందన్నారు. ఇంటర్మీడియట్లో ఎంపీసీ చేసి ఎంసెట్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు మాత్రమే డైరీ టెక్నాలజీ కోర్సులో తీసుకోవడం జరుగుతుందన్నారు. డైరీ కోర్సు నాలుగు సంవత్సరాలు పూర్తి చేసిన తర్వాత ఆరు నెలలు ఏదో ఒక సంస్థలో విద్యార్థులు పని నేర్చుకోవాల్సి ఉంటుందని ఆ పని నేర్చుకుంటున్న క్రమంలో ఆ సంస్థకు పని విధానం నచ్చినట్లైతే తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. బాలురకు మహిళలకు వసతి భోజన సౌకర్యంతో అన్ని అంగుళాలతో డైరీ టెక్నాలజీ కోర్సు నడుస్తుందన్నారు. విద్యార్థులకు చదువు నేర్చుకోవడానికి కావలసిన సాంకేతిక నైపుణ్యతతో కూడిన టెక్నాలజీ అందుబాటులో ఉందని ఆ టెక్నాలజీతో వారికి శాస్త్రీయంగా పనిచేసే విధానాన్ని చూపించడం జరుగుతుందన్నారు. పాల ద్వారా ఏ పదార్థాలు ఎలాంటి స్వీట్లు తయారు చేయాలో వివరించడం జరుగుతుందని పూర్తి నైపుణ్యం సాధించిన తర్వాతనే వారికి ఇతర ప్రైవేటు డైరీలో ఆరు నెలలు శిక్షణ కోర్సులకు పంపించడం జరుగుతుందని ఆ సమయంలో 11 వేల రూపాయలు ప్రభుత్వం స్టైపెండు కూడా చెల్లిస్తుందన్నారు. బీటెక్



కంప్యూటర్ రంగాల వైపు మొగ్గు చూపే యువత డైరీ టెక్నాలజీ వైపు ముగ్గు చూపుతే ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ రంగంలో విజయ డైరీ సంస్థలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు ఎవరు ఉపాధి లేకుండా లేరన్నారు. విద్యా సంవత్సరం పూర్తయిన వెంటనే ప్రైవేట్ డైరీ టెక్నాలజీ వారు సుమారు 42 50 వేల రూపాయలు నెలల చెల్లిస్తున్నారని అంతే కాకుండా ఆర్థికంగా ఉన్న వారు సొంతగా ఈ వ్యాపారాన్ని నిర్వహించుకుంటే బ్రహ్మాండమైన లాభాలు సంపద సృష్టించుకునే అవకాశం ఉందని తెలిపారు. కామారెడ్డి డైరీ టెక్నాలజీలో చదువుకున్న విద్యార్థులు చాలామంది సొంతగా డైరీ ఫార్మ్ ఏర్పాటు చేసుకొని ఉన్నతమైన స్థాయిలో జీవిస్తున్నారని తెలిపారు. యువత డైరీ టెక్నాలజీ కోర్సులు నేర్చుకొని ఆప్తికంగా ఎదగాలని ఆయన సూచించారు.

# వైద్య శాఖలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - ఏ టి యు సి డిమాండ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఎన్ హెచ్ ఎం కాంటాక్ట్ మరియు అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్. ఏఐటీయూసీ అనుబంధ సంఘం. ఆధ్వర్యంలో నేషనల్ హెల్త్ మిషన్ పనిచేస్తున్న డేట ఎంట్రీ ఆపరేటర్లకు 60వ జీవో అమలు చేయాలని కామారెడ్డి ప్రభుత్వ వైద్య డీఎంహెచ్వో చంద్ర శేఖర్ కు వినతి పత్రం ఇచ్చారు. అదేవిధంగా నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేస్తున్న డాటా ఎంట్రీ కార్మికుల కు కనీస వేతనాలు లేక అనేక ఇబ్బందులు గురవుతున్నామని ప్రభుత్వాలు మారిన వైద్య హెల్త్ సెంటర్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం సుప్రీంకోర్టు జీవో ప్రకారం ఇవ్వాలని రోజు రోజుకు నిత్యవసర ధరలు ఇతర ధరలు ఆకాశానందుతున్న ఎన్ హెచ్ ఎం పనిచేస్తున్న ఉద్యోగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్రాలు ఉన్నాయని కనీస వేతనాల కోసం



రాష్ట్రవ్యాప్తంగా 06-03-2025 రోజున హైదరాబాద్ కోఠి. లో ఉన్న డైరెక్టర్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించి అనంతరం డైరెక్టర్ గారికి మా సమస్యల పైన సమస్యలు పరిష్కరించాలని ధర్నా వెళ్ళుటకు కామారెడ్డి డిహెచ్ఓ కు తెలియడం జరిగింది. ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్. ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా అనుబంధ సంఘం. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలరాజ్ మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్ దశరథ్ అఖిల్ బాలు సాగర్ ఉదయ్ సిద్దు గీత స్వాతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జంగంపల్లిలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లిలో బుధవారం హైదరాబాద్ మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఉచితంగా బిపి, షుగర్ ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమున్నవారికి మందులు పంపిణీ చేశారు.అలాగే అవసరమున్నవారికి ఆపరేషన్ల నిమిత్తం మల్లారెడ్డి ఆసు పత్రికి రిఫర్ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది మాట్లా డుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య విజయవంతమైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యాదర్శి గుడిసె బాబు, గ్రామస్తులు, మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి వైద్య బృంద సభ్యులు పాల్గొన్నారు

# విజ్ఞాన యాత్రలతో విద్యార్థులకు అవగాహన

**సూర్య- బిక్కనూర్**



విద్యార్థులకు విజ్ఞాన యాత్రలతో జనరల్ నాలెడ్జ్ పెరుగుతుందని మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి చెప్పారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులను సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలోని సరస్వతి ఆలయానికి, అనంతరం ములుగు లోని కొండా లక్ష్మణ్ బాపూజీ హర్టికల్చర్ కళాశాల. అటవీ ప్రాంతంతోపాటు ఫారెస్ట్ కాలేజ్ తదితర ప్రాంతాలను విద్యార్థులకు చూపించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు

# వాహనాలకు అన్ని ధ్రువ పత్రాలు కలిగి ఉండాలనిలి

## - ఎస్సై స్రవంతి దోమకొండ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



దోమకొండలో రోడ్డుపై తిరుగుతున్న వాహనాలను మంగళవారం తనిఖీని చేసి వాహన ద్రవ పత్రాలను ఎస్సై స్రవంతి పరిశీలించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ఫోర్ వీలర్ కార్లు నడిపిస్తున్న వారు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, పొల్యూషన్ పత్రాలు ఉండాలని తెలిపారు. రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పుడు భద్రత నియమాలు పాటిస్తూ సేఫ్టీ డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తనతో పాటు సిబ్బంది తదితరులు ఉన్నారని ఆమె తెలిపారు.

# తెలంగాణ యూనివర్సిటీ సైన్స్ సెమినార్ లో పాల్గొన్న ఆర్కే ఎస్ ఆర్ కె విద్యార్థులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



నేడు తెలంగాణ యూనివర్సిటీలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవం సంబరాలలో భాగంగా ఆర్కే, ఎస్ ఆర్ కే డిగ్రీ కళాశాలల విద్యార్థులు యూనివర్సిటీ బయోటెక్నాలజీ డిపార్ట్మెంట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా బయోటెక్నాలజీ, బయో కెమిస్ట్రీ మరియు బయాలజీకు సంబంధించిన విద్యార్థులు 90 మంది యూనివర్సిటీలో సైన్స్ డ్ సెమినార్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టియు విసి ప్రొఫెసర్ యాదగిరి రావు, రిజిస్ట్రార్ యాదగిరి ప్రిన్సిపాల్ మామిడాల ప్రవీణ్ విద్యార్థులకు సైన్స్ యొక్క ఆవశ్యకత మరియు భవిష్యత్ అవకాశాలను వివరించారు. అనంతరం బయోటెక్నాలజీ మరియు బయో కెమిస్ట్రీ విభాలకు సంబంధించిన ప్రయోగాలను విద్యార్థులందరికీ వివరించడం జరిగింది. తాము నేర్చుకున్న పుస్తక పరిజ్ఞానాన్ని ప్రాక్టికల్గా చూసినందుకు విద్యార్థులు సంతోషించారు. ఈ సందర్భంగా ఆర్కే గ్రూప్స్ సీఈవో జైపాల్ రెడ్డి, ప్రిన్సిపల్స్ సైదయ్య, దత్తాత్రి, నవీన్, గోవర్ధన్, గంగాధర్, వైస్ ప్రిన్సిపల్స్ అధ్యాపకులు రాజు, సుకన్య, భవ్యశ్రీ ,భవాని, అర్చన విద్యార్థులను అభినందించారు.